بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ     نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 17.10.2014 (Telugu)

**ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు ప్రతిజ్ఞను నిర్వర్తించే బాధ్యత ఇతరుల కంటే ఎక్కువ వారిదని గ్రహించవలెనని ప్రతి స్థాయి పదవీ దారులకు నేను తెలుపదలచితిని. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు ప్రతిజ్ఞను నిజమైన రీతిలో గ్రహించి, దానిని ఆచరించు వారమగుటకు ప్రతి స్థాయి పదవీదారునికి, అహ్మదీయునికి, నాకు కూడ అల్లాహ్ అనుగ్రహము కల్గించుగాక!**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.10.2014 తేదిన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇటు వైపు ఎంతో సూచించినందున "నేను ధర్మమునకు ప్రాపంచికముపై అధిక ప్రాధాన్యనిత్తును" అను వాక్యము అహ్మదియ్య జమాఅత్‌లో ప్రతి చిన్నా పెద్దా అందరికి తెలుసు. మన ఉపన్యాసకుల ఉపన్యాసములలో, వ్యాసములలో, ఖలీఫాల ప్రసంగాలలో ఈ వాక్యము తరచుగా ఉపయోగించబడును. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వబడునను విషయమే బైఅత్ నిబంధనల సారాంశము. అన్ని ఉపశాఖల ప్రతిజ్ఞల సారాంశము కూడ నేను ధర్మమునకు ప్రాపంచికముపై అధిక ప్రాధాన్యనిత్తును. బైఅత్ పదములలో కూడ మనము ఈ అక్షరాలను పలుకెదము. సంక్షిప్తముగా ఈ వాక్యము ఒక అహ్మదీయుని ప్రతిజ్ఞ. దీనిపైనే అతని బైఅత్ ఆధార పడి యున్నది. ఖిలాఫత్, వ్యవస్థతో కలిసియుడుటకు అధారము ఇదే. ఇది లేనిచో బైఅత్ దావా అనైతికమగును. వ్యవస్థ, ఖిలాఫత్‌తో కలిసియుండే దావా అనైతికమగును. బైఅత్ ప్రకటన, అల్లాహ్ ప్రీతిని పొందు విషయులు కేవలము నోటి మాటలే అగును. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. నేను ధర్మమునకు ప్రాపంచికముపై అధిక ప్రాధాన్యనిత్తునని ఒకడు బైఅత్‌లో ప్రతిజ్ఞ చేయును. కాని దాని స్వచ్ఛతను, ప్రతిజ్ఞను పాటించు విషయమును విస్మరించినచో అల్లాహ్ అతనిని ఎందుకు పట్టించుకొనును.

కనుక మనలోని ప్రతి ఒక్కరు అనుక్షణం ఈ విషయమును మన దృష్టియందుంచుకొను అవసరము గలదు. ధార్మిక విషయములో ఏ ప్రాపంచిక విషయము అవరోధము కాకూడదని ఈ వాక్యముతో స్పష్టమగును. అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణముగా తమ జీవితమును గడుపుటయే ధర్మము. తమ ప్రతి వాక్యము, కార్యముతో అల్లాహ్‌ను రాజీ చేసుకోవలెను. కావున ఈ ప్రతిజ్ఞనను పూర్తి

చేయుటకు ప్రాథమిక విషయము సదుద్దేశము. ఇందులో ఎటువంటి కుటిల సాకులు వుండకూడదు. ప్రాపంచిక విషయములలో మనము చూసినచో మానవుని పరిధి విభిన్నముగా నుండును. ఒకరి ప్రయత్నము సరిమితముగా నుండును. ఎందుకనగా దానిని పొందుటకు అతని విద్య, సామర్థ్యము పరిమితముగా నుండును. కొన్ని సార్లు ఇతర ప్రాధాన్య అంశములు అతనికి అవరోధముగా మారి అతన్ని పరిమితము చేయును. ఒకరి ప్రయత్నము విపరీతముగా నుండును. సరైన రీతిలో కూడ యుండును. ఏ ఉద్దేశము అతని దృష్టిలో యుండునో అతడు దానిని పూర్తిగా పొందును కూడ. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు కూడ ఈ విషయమును ప్రస్తావించినారు. దానితో లబ్ది పొందుతూ సంఘటన రూపంలో కొన్ని విషయాలను నేను ప్రస్తావింతును. పరిమిత ప్రయత్నము, ప్రత్యేక ప్రయత్నము పట్ల వారొక సాధారణ ఉదాహరణ ఇట్లు ఇచ్చిరి. కొందరు ఎంత ముఖ్యమైన కార్యమైనా వెళ్ళేటప్పుడు తమ దుస్తుల గురించి ఎంతో శ్రద్ధ, ఆసక్తి కలిగి వుందురు. వారి దుస్తులు శుభ్రముగా వుండవలెనని, అందముగా వుండవలెనని శ్రద్ధ వహింతురు. మన ఆసియా సమాజములో స్త్రీలు ఈ విషయము పట్ల అధిక ఆసక్తి కలిగి వుందురు. కాని వీరి బదులుగా కొందరు ఫ్యాషన్ చేయుదురు, ఫ్యాషన్‌ను ఇష్ట పడుదురు. కాని వారి ఎదుట ఏదైనా ఉద్దేశము వున్నప్పుడు ఆ ఫ్యాషన్‌ను త్యాగము చేయుదురు. తమ ఉద్దేశమును పొందుటకు దుస్తుల ఫ్యాషన్‌ను త్యాగము చేయవలసి వచ్చినను వారు త్యాగము చేయుదురు. తమ దుస్తులను పట్టించుకోకుండా పరుగెత్త వలసి వచ్చినను వారు పరుగెత్తురు. ఒక చోట కూర్చోవలసి వచ్చినను వారు కూర్చొనుదురు. దుమ్ము, ధూలిలో నడవ వలసివచ్చిఅయనను వారు నదుచుదురు. ఎందుకనగా వారు మేము ఈ ఉద్దేశమును పొందాలని వారు దృష్టిలో యుండెడిది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇంగ్లాండ్ చరిత్రలోని మరో ఉదాహరణ ఇట్లు ఇచ్చిరి. చరిత్ర ప్రకారము ప్రథమ రాణి అలిజబత్ క్రీ.శ.1558లో కిరీటం పొంది, ఎంతో ఖ్యాతి గాంచిన రాణిగా ఎదిగిరి. ఇంగ్లాండ్ వైభవము, గొప్పతనపు పునాది కూడ వీరి హయాంలోనే పడెను. తమ ఆస్థానములో మంచి దుస్తులు ధరించిన ప్రజలనే చూచుటలో ఆనందపడుతారని రాణి గురించి ఖ్యాతి గలదు. గొప్ప. ఉత్తమ దుస్తులు ధరించనివారికి ఆస్థానములో చోట లభించకపోయేది. అందుకే ఆమె చుట్టు అందమైన దుస్తులు ధరించిన యువకుల గుంపు వుండేదని కూడ అనుకునేవారు. ఒక సారి ఆమె తమ సన్నిహితులతో కలిసి ఎక్కడికో పోవుచుండెను. మార్గములో పోవుచుండగా ఒక చోట బురద వచ్చెను. ఆమె వెంట వున్న ఇంగ్లాండ్ ఓడల కమాండర్ ఇన్ చీఫ్ రాణికి అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచి వ్యక్తి యుండెను.అతడు ఎంతో మంచి దుస్తులు ధరించే అలవాటు గలవాడైన యువకుడు. ఆస్థానము

కొరకు ప్రత్యేకించబడిన విలువైన, ప్రత్యేక సందర్భాలలో ధరించబడే తన కోటును ఆ బురద రాగానే తీసి ఆ బురద మీద వేసెను. ఇంత విలువైన కోటును బురదలో ఎందుకు వేసినాడని రాణి ఆశ్చర్యపడిరి. అతని పేరు సీసర్ వాల్టర్ రిలే యుండెను. ఆ అధికారి వెంటనే ఇట్లు సమాధానమిచ్చెను. కోట్ చెడిపోయినా ఫర్వా లేదు. ఎందుకనగా రాణి పాదములకు బురద తాకకూడదు. దీనితో మనకు తెలిసే గుణపాఠమేమనగా రాణి సంతోషాన్ని పొందుటకు అతడు తన విలువైన కోటును త్యాగము చేసెను. అతడు తన వస్త్రధారణను త్యాగము చేసెను. కనుక ధర్మ అభివృద్ధి కొరకు, ఇస్లాం ధర్మ ప్రచారము కొరకు, దాని దృఢత్వము కొరకు దాని స్థిరత్వము కొరకు తమను పుట్టించిన వాని ప్రసన్నతను పొందుటకు మనము ఏమేమి చేయకూడదు.

నేడు కూడ ఒక చింతించ దగిన వార్త అందినది. పాకిస్తాన్‌లో ఒకరు అమరులైరి. గౌరవనీయులైన లతీఫ్ ఆలమ్ బట్ తండ్రి ఖుర్షీద్ ఆలమ్ బట్ ఆఫ్ కామ్ర, జిల్లా అటక్‌ను వారి గృహము సమీపములో 15 అక్టోబర్ తేదీన రాత్రి ఏడు గం॥లకు మోటర్ సైకిల్ మీద వెళ్ళుచున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి హత్యచేసిరి. انا للہ وانا الیہ راجعون లతీఫ్ ఆలమ్ బట్ గారి వంశము కామోన్కి జిల్లా గుజ్రాన్ వాలాకు సంబంధించినది. క్రీ.శ. అమరుని వంశములో అహ్మదియ్యత్ వారి తండ్రి ఖుర్షీద్ ఆలమ్ ద్వారా వచ్చినది. 1934లో బైఅత్ ప్రతిజ్ఞ చేసి వారు అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించు అనుగ్రహము పొందిరి. క్రీ.శ. 1952లో గుజ్రాన్‌వాలాలో జన్మించిరి. ఎఫ్.ఏ వరకు విద్యాభ్యాసం చేసి వాయు సైన్యములో చేరిరి. క్రీ.శ. 1991లో విరమణ పొందిరి. ప్రస్తుతము వీరు నాజిమ్ ఇషాఅత్ అన్సారుల్లాహ్‌గా సేవ చేయు అనుగ్రహము పొందుచుండిరి. వసియ్యత్ ఫారము నింపి పంపిరి. దాని కార్యక్రమము కొనసాగుచుండగానే ఈ సంఘటన జరిగినది. వీరి వసియ్యత్‌ను ఆమోదించవలెను. అమరులైనప్పుడు వీరు వయసు 62 సం॥లు యుండెను. అల్లాహ్ త్వరగా శాంతిని ఏర్పాటు చేయుగాక! **(ఆమీన్)**

☼☼☼☼☼

*Summary: Majlis Ansarullah Bharat, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................................

..............................................................................................